క్లుప్తంగా

బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్, రాజమల్లు

గన్నేరువరం: బీఎస్పీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ ఈసీ మెంబర్ పెద్దల శ్రీనివాస్‌యాదవ్, మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు అన్నారు. మండల కేంద్రంలో బూత్ కమిటీలను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి భూమయ్య, కొమురయ్య, ఆంజనేయులు, సంపత్ పాల్గొన్నారు.

ఎస్సైలకు సన్మానం



ఎస్సైలకు సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

గన్నేరువరం: గన్నేరువరం పోలీస్‌స్టేషన్ ఎస్సైగా చంద నరసింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో ఎస్సైని శాలువాతో సన్మానించారు. ఇక్కడి ఎస్సై మామిడాల సురేందర్ బదిలీపై కరీంనగర్‌కు వెళ్తుండగా శాలువా కప్పి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మునిగంటి సత్తయ్య, గడ్డం సుమిత్‌రెడ్డి, గంగాధర తిరుపతి, కూన లక్ష్మన్, సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ మురళీకృష్ణ పాల్గొన్నారు.

నియామకం



నియామక ఉత్తర్వులు అందుకుంటున్న రమేశ్

చిగురుమామిడి: ముదిరాజ్ యువకులు రాజకీయంగా చైతన్యం కావాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం అన్నారు. శనివారం మండలంలోని గాగిరెడ్డిపల్లికి చెందిన గందె రమేశ్‌ను ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. అనంతరం మాట్లాడుతూ.. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో చిగురుమామిడి జెడ్పీటీసీ గీకురు రవీందర్, మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పండుగ బాలు, నాయకులు సత్తయ్య, నాగరాజు, గుల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడిగా మల్లేశం



మర్రి మల్లేశం

జమ్మికుంట: ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడిగా వావిలాల ఎంపీటీసీ మర్రి మల్లేశం ఎన్నికయ్యారని శనివారం ప్రకటనలో తెలిపారు. మండలంలో 10 మంది ఎంపీటీలు సమావేశం నిర్వహించుకోగా ఎంపీపీ దొడ్డె మమత గైర్హాజర్ కాగా వైస్‌ఎంపీపీ తిరుపతిరావు, ఆరుగురు ఎంపీటీసీలు పాల్గొన్నారు. అధ్యక్షుడు మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వాసాల నిరోష, తోట కవిత, సంపెల్లి స్వరూప, పోల్సాని రాజేశ్వర్‌రావు, రాచపల్లి రాజయ్య, నేరెళ్ల వసుంధర పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్ టీచర్లు, సిబ్బంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి మాధురి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు

జమ్మికుంట: పట్టణంలోని బస్ స్టేషన్‌లో హుజూరాబాద్ డిపో మేనేజర్ అర్పిత ఆదేశాల మేరకు విద్యార్థుల సౌకర్యం కోసం శనివారం బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేసి బస్‌పాస్‌లు అందజేశారు. ట్రాఫిక్ గైడ్ వంశీకృష్ణ మాట్లాడుతూ... ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒంటిగంట, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బస్‌పాస్ కౌంటర్ పని చేస్తుందని తెలిపారు. జమ్మికుంట పరిసర విద్యార్థులు, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహానేత వైఎస్సార్



హుజూరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో నాయకులు శనివారం దివంగత, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూగల రాజి రెడ్డి , అప్పల రఘుపతి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, కిరణ్ రెడ్డి, ఎర్ర శ్రీను, సునీత, లక్ష్మి, విజేందర్, సుంకరి రాజేందర్, ఐలయ్య, చాంద్ పాషా, రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జయంతి సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహానేత వైఎస్సార్ ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. వైఎస్సార్ బడుగు, బహీనవర్గాల ఉన్నతి కోసం పాటుపడ్డారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల తిరుపతి, కొలిపాక శంకర్, మిడిదొడ్డి శ్రీనివాస్, మూదం కుమారస్వామి, గూడూరు గౌతం రెడ్డి, మిడిదొడ్డి అమర్, వినోద్ రెడ్డి, ఆకుల తిరుపతి, కుషన్, అజయ్, పోచయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో వైఎస్సార్ విగ్రహం ఎదుట వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో తడగొండ సత్యరాజ్‌వర్మ, జగిత్యాల జిల్లా మహిళా ఇన్‌చార్జి గాదె స్రవంతి, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు గుర్రం మధుకర్‌రెడ్డి, రామడుగు అధ్యక్షుడు దాసరి రవిశాస్త్రి, మేకల కనకయ్య, భూతగడ్డల శ్రీను, దయ్యాల అశోక్, చీకట్ల ఎల్లయ్య, చిలుక నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని షానగర్ వరదకాలువ వద్ద యువజన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు నాగి శేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నివాళులు అర్పించారు. నాయకులు మహ్మద్ యూనీస్, సైండ్ల నర్సింగం, రాజు, చంద్రయ్య, చిన్న, రాజనర్సు, కనకరాజు, లక్ష్మీరాజం, శ్రీనివాస్, రాజేంద్రచారి పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసిన మహానేత అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలతో గుండెల్లో నిలిచిపోయారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుకాశివకుమార్, గూడెపు సారంగపాణి, సజ్జు, పింగిలి రాకేశ్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఇమ్రాన్, నాయకులు ఎర్రం సతీష్‌రెడ్డి, నామినేని రాజేశ్వర్ రావు, మండల అశోక్ గౌడ్, ఎండీ సలీం, ఎగ్గని శ్రీనివాస్, ప్రభుదాస్, ఎండీ మున్నా, శ్రీనివాస్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని 'సాక్షి' యూనిట్ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. మేనేజర్ వైద శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. స్టోర్ ఇన్‌చార్జి భూమిడి శ్రీధర్‌రెడ్డి, తిమ్మాపూర్ రిపోర్టర్ బత్తుల రాకేశ్, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంటలో...



చొప్పదండిలో..



రామడుగు: వరదకాలువ వద్ద



తిమ్మాపూర్: సాక్షి యూనిట్ ఆఫీస్‌లో...

ఎన్నాళ్లీ పడిగాపులు

- కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వేలైన్ నిర్మాణం
- పరిహారం కోసం భూములు కోల్పోతున్నవారి ఎదురుచూపు
- అధికారులు, ఆఫీసుల చుట్టూ నిర్వాసితుల ప్రదక్షిణలు
- దీక్ష చేస్తున్నా స్పందన కరువు



నిరాహార దీక్ష చేస్తున్న నిర్వాసితులు

గంగాధర: కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వేలైన్ నిర్మాణంలో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులు పరిహారం కోసం ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. పక్కనున్న గ్రామాల రైతులకు పరిహారం మంజూరై ఏడాది కావస్తుంది.. మాకెప్పుడు అందుతుంది..అధికారులు, ఆఫీసుల చుట్టూ తిరిగి విసిగిపోయిన నిర్వాసితులు పరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల 19వ తేదీ నుంచి నిరాహార దీక్షను చేస్తున్నారు. మండలంలోని గర్షకుర్తి, ఉప్పరమల్యాల, కురిక్యాల రెవెన్యూ గ్రామాల పరిధి నుంచి కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వే నిర్మాణం పనులు చేపట్టాడానికి అధికారులు భూసేకరణ చేశారు. గర్షకుర్తి పరిధిలో 43, కురిక్యాల రెవెన్యూ పరిధిలో 33.21, ఉప్పరమల్యాల రెవెన్యూ పరిధిలో 50.06 ఎకరాల భూమి సేకరించారు. భూ సేకరణకు అధికారులు రైతులను ఒప్పించి సంతకాలు తీసుకున్నారు. 2019 మార్చి 26న నిర్వాసిత రైతులకు పరిహారం చెక్కులు అందజేస్తామని అధికారులు చెప్పినప్పటికీ అంతకు ముందే కరోనా ప్రభావంతో పరిహారం చెక్కులు ఇవ్వలేదని రైతులు పేర్కొన్నారు. నాలుగేళ్లుగా నిర్వాసితులు పరిహారం కోసం అధికారుల చుట్టూ తిరగ్గా కొద్ది రోజుల క్రితం కురిక్యాల రెవెన్యూ పరిధిలోని నిర్వాసిత రైతులకు పరిహారం మంజూరు చేశారు.

ధర మూడింతలైంది



నాలుగేళ్ల కింద పరిహారం ఇస్తామన్నప్పటి ధరకు ఇప్పుడు మూడింతలైంది. ఎకరం రూ. పది నుంచి పదిహేను లక్షలుంటే ఇప్పుడు రూ. ముప్పై నుంచి యాభై లక్షలు చెబుతున్నారు. ధరలు పెరిగినా గానీ పరిహారం ఇంతవరకు విడుదల చేయలేదు. మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి.

– పులి మల్లేశం, తాడిజర్రి

పరిహారం విడుదల చేయాలి



రైల్వేలైన్‌కు ఎకరానికి పైగా భూమి పోతుంది. పరిహారం కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నాం. పక్క గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం మంజూరైంది. మాకెప్పుడు అందుతుందని అధికారులను అడిగితే రేపు మాపు అంటూ దాట వేస్తున్నారు. వెంటనే పరిహారం విడుదల చేయాలి.

– దేవయ్య, రైతు,తాడిజర్రి

కార్యకర్తలను కాపాడుకుంటాం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: బీఆర్‌ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని ఈదులగట్టిపల్లి, అన్నారం పచ్చునూర్, లక్ష్మీపూర్, వెల్ది, జగ్గయ్యపల్లి గ్రామాల్లో తొలిపొద్దులో భాగంగా శనివారం పర్యటించారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈదులగట్టిపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇటీవల మృతిచెందగా పార్టీ ఇన్సూరెన్సు కింద ఒక్కో కుటుంబానికి రూ. రెండు లక్షల చెక్కులు అందజేశారు. కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు దాసరి సరిత, బొట్ల కిషన్, తుమ్మల అర్చన, లక్ష్మీనర్మెట్ల వసంత, మల్లం దీప ఎంపీటీసీ కనవేని శ్రీనివాస్, నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, పడకంటి వీరేశం, నర్మెట్ల వీరయ్య, రాఘవరెడ్డి పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి మాకొద్దంటూ ఈదులగట్టిపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. చెక్కులు పంపిణీకి గ్రామానికి రాగా కార్యదర్శి స్వర్ణలత ఇంటి పర్మిషన్ ఇవ్వడం లేదని, అనుమతి ఇవ్వడంలో జాప్యం చేస్తుందని ఆరోపించారు. గ్రామాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న వ్యక్తులకు సహకరిస్తున్నారని బదిలీ చేయాలని కోరారు. కార్యదర్శిపై చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

'జెడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడితే ఊరుకోం'

శంకరపట్నం: కరీంనగర్ జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయపై అధికార పార్టీకి చెందిన జెడ్పీటీసీలు అవిశ్వాసం పెడతామని కుట్రలు చేస్తున్నారని, అవిశ్వాసానికి సిద్ధమైతే ఊరుకోబోమని మాలమహానాడు మండల అధ్యక్షుడు కత్తరమల్ల కిష్టస్వామి అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నంలో శనివారం మాట్లాడారు. మాల, మాదిగ ప్రజాప్రతినిధుల మధ్య కొంతమంది అధికార పార్టీ నేతలు చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. చొప్పదండి కేంద్రంగా కొంతమంది జెడ్పీటీసీలు సమావేశమై అవిశ్వాసం పెట్టేందుకు కుట్ర పన్నారని, మాల వర్గానికి చెందిన జెడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాలల సత్తాచూపుతామన్నారు. జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎందుకు మౌనంగా ఉన్నారని విమర్శించారు. దీనిపై మంత్రి కేటీఆర్ స్పందించాలని కోరారు. సంమావేశంలో గరిగే ప్రభాకర్, బక్కి రాజు, గోదరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



హుజూరాబాద్‌లో సమ్మె చేస్తున్న కార్మికులు



మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

హుజూరాబాద్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారంతో మూడో రోజుకు చేరింది. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష మాట్లాడారు. ఉద్యోగులను ఫర్మినెంట్ చేయాలని, ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయకార్యదర్శులుగా పరిగణించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి డిమాండు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శంకరపట్నం: గ్రామ పంచాయతీ కార్మికులకు అండగా ఉంటామని బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. కేశవపట్నంలో జీపీ కార్మికులు, సిబ్బంది సమ్మెకు మద్దతు తెలిపారు. బీఆర్‌ఎస్ కార్మికులను పట్టించుకోవడం లేదని, త్యాగాల పునాదులపై ఏర్పడిన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబం లాభపడిందన్నారు. డిమాండ్ల సాధన కోసం జీపీ సిబ్బందికి అండగా ఉండి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకన్న, భాస్కర్, సంపత్, అలీ, కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు



హన్మాజిపల్లెలో వైద్యశిబిరం



సుందరగిరిలో పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లె, మైలారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఐసీడీఎస్, రెడ్‌క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 60 ఏళ్లు పైబడిన వారికి వైద్యపరీక్షలు చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు పెద్యాల కేశవరెడ్డి, కోశాధికారి పోరెడ్డి శ్రీహరిరెడ్డి, డాక్టర్లు ఎంఎల్ఎన్ రెడ్డి, శరత్‌సాయి, నరేశ్, సాహితీ, ఏఎన్ఎం మీనా, మంజుల, రజిత, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామంలో ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్ ప్రారంభించారు. కరీంనగర్‌కు చెందిన సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆసుపత్రి నిర్వాహకులు గ్రామంలో శిబిరం ఏర్పాటుచేశారు. గ్రామస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఎస్‌సీ వైద్యనిపుణులు షాహిద్, వార్డు సభ్యులు కంది శంకర్, వంతడ్పుల దిలీప్‌కుమార్, నునుగొప్పుల అయిలయ్య, రాజేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆలయంలో పూజలు

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి ఎస్‌వీఎస్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. వరంగల్ జిల్లాలో నిర్వహించిన మోదీ సభకు వెళ్తూ ముందుగా ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. బీజేపీ రాబోయే ఎన్నికల్లో గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్‌తోనే గ్రామాలు అభివృద్ధి

వీణవంక: రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చొరవతో గ్రామాలు అభివృద్ధి చెందాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మ్యాక సమ్మయ్య అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్‌లో మాట్లాడారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వీణవంక నుంచి నర్సింగాపూర్ వరకు ఫోర్‌లేన్ రోడ్డు మంజూరుకు ఎమ్మెల్సీ కృషి చేశారని, గతంలో ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన ఈటల రాజేందర్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

గురుకుల ప్రతిభ కేంద్రంలో హరితహారం

తిమ్మాపూర్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం అలుగునూర్‌లో శనివారం తల్లిదండ్రుల సందర్శనార్థం పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, సిబ్బంది ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు. సుమారు వందకు పైగా మొక్కలు నాటినట్లు ప్రిన్సిపాల్ దేవేందర్ తెలిపారు.

వరంగల్‌కు తరలిన నాయకులు

చొప్పదండి/హుజూరాబాద్/వీణవంక: వరంగల్‌లో నిర్వహించిన ప్రధాని మోదీ బహిరంగ సభకు వివిధ మండలాల నుంచి బీజేపీ నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు.

'చిల్లర రాజకీయాలు మానుకోవాలి'

జమ్మికుంట: బీఆర్‌ఎస్ హుజూరాబాద్ నియోజవర్గం ఇన్‌చార్జి వల్ల పార్టీకి ఆదరణ తగ్గుతుందని, అధిష్టానానికి ఈ నెల 6న లేఖ రాసి మీడియా సమావేశంలో మాట్లాడానని, కొందరు నాయకులు అపార్థం చేసుకొని, అవాకులు చివాకులు పేలుతూ ఇష్టారీతిన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన నివాసంలో మాట్లాడారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని, షోకాజ్ నోటీసుకు వివరణ ఇస్తానన్నారు.

బియ్యం అందజేత

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అటికం కనకయ్య, నిరంజనేయులు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శనివారం పరామర్శించారు. పార్టీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కవ్వంపల్లి ఆదేశాల మేరకు యాభై కిలోల బియ్యం అందజేశామని మండల అధ్యక్షుడు తెలిపారు.

అందుబాటులో నిర్మించాలి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం గ్రామస్తులకు అందుబాటులో ఉండేలా నిర్మించాలని పంచాయతీ పాలకవర్గం సభ్యులు శనివారం డిమాండ్ చేశారు. గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మాట్లాడారు. పంచాయతీ భవన పనులు తీర్మానం లేకుండా ప్రారంభించడం పట్ల సర్పంచ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఇష్టానుసారంగా నచ్చని ప్రదేశంలో పంచాయతీ భవనం నిర్మిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉన్న స్థలంలో నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో వార్డు సభ్యులు జుబేదాబేగం, రమేష్, చందన, వెంకటేష్, కవిత, తిరుపతి, మల్లేశం, కళ్యాణి, శంకర్, శ్యామల ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. నూతన పంచాయతీ భవన నిర్మాణ పనులను సర్పంచ్ సత్యప్రసన్న ప్రారంభించారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు నిలిపివేశామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులను కొందరు నాయకులు స్వార్థంతో అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలి



కోలాటం ఆడుతున్న విద్యార్థులు

గంగాధర: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని మండలంలోని మధురానగర్ సురభి కాన్వెంట్ హైస్కూల్, లక్ష్మీదేవిపల్లిలోని నరేంద్ర విద్యాలయం కరస్పాండెట్లు వీరేశం, రాజేశం, గోపాల్‌రెడ్డిలు సూచించారు. ఆయా పాఠశాలల్లో శనివారం ఫ్రెషర్స్ డే సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు బోనాలతో గ్రామాల్లోని పోచమ్మ దేవాలయాలకు తరలివెళ్లి నైవేద్యం సమర్పించారు.